నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 5 | సంచిక: 06 | ఆదివారం, 07 జూన్ 2026 | పేజీలు - 8 | వెల : 3/-




## కోట్ల విలువైన ప్రభుత్వ భూముల్లో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు

**హైదరాబాద్: వాస్తవ తెలంగాణ** పేదల జీవనోపాధికి ఏ మాత్రం ఇబ్బంది లేకుండా నియోజక వర్గాన్ని యూనిట్ గా తీసుకొని క్యూర్ పరిధిలో పేదలు నివాసముంటున్న ప్రాంతాలకు సమీపంలోనే అల్పదాయ (ఎల్ఐజీ), మధ్యతరగతి వర్గాలకు (ఎంఐజీ) లక్ష ఇండ్లు నిర్మించబోతున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ స్థలాల్లో లక్ష ఇండ్లను నిర్మించి ఆ స్థలంలో వారి వాటాకు యజమానిని చేస్తూ పేదింటి ఆడబిడ్డలకు ఇవ్వబోతున్నామని ప్రకటించారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై శుక్రవారం హైదరాబాద్ సచివాలయంలోని తన కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి క్యూర్ పరిధిలో లక్ష ఇండ్లకు, ఇతర ప్రాంతాల్లో 2.50 లక్షలు, మొత్తం 3.50 లక్షల ఇండ్లకు ఇప్పటికే పరరిపాలనవరమైన అనుమతులు ఇచ్చినట్టు తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని అవసరమైన కార్యాచరణను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వం పేదల జీవన పరిస్థితులను, వారి ఉపాధి అవసరాలను ఏ మాత్రం పట్టించుకోకుండా హైదరాబాద్ నగరానికి 30-40 కిలోమీటర్ల దూరంలో అరకొరగా డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను నిర్మించిందని మంత్రి విమర్శించారు. ఇల్లు అనేది



పేద కుటుంబానికి ఎంత అవసరమో, వారి జీవనోపాధి కూడా అంతే ముఖ్యమనే విషయాన్ని గత పాలకులు విస్మరించారని తప్పుపట్టారు. రోజువారీ కూలి పనులు, చిన్న వ్యాపారాలు, ఉపాధి అవకాశాలపై ఆధారపడే పేద కుటుంబాలు నగర శివార్లలో నిర్మించిన ఇళ్లకు వెళ్లలేకపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి దూరమవడంతో పాటు పిల్లల విద్య, వైద్య సదుపాయాలు, రవాణా వంటి సమస్యలు ఎదురవడంతో అనేక కుటుంబాలు ఆ ఇళ్లలో నివసించడానికి ఆసక్తి చూపలేదని వివరించారు. ఫలితంగా ఆ గృహాలు ఖాళీగా, నిరుపయోగంగా మిగిలిపోయాయని చెప్పారు. ఇలాంటి తప్పిదాలను పునరావృతం చేయకుండా పేదలు ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతాల్లోనే గౌరవప్రదమైన జీవితం గడిపేలా ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టబోతున్నామని స్పష్టం చేశారు. ఈ దిశగా విలువైన ప్రభుత్వ భూములను పేదల సంక్షేమం కోసం వినియోగిస్తూ లక్ష ఇండ్ల నిర్మాణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నామని మంత్రి వెల్లడించారు. ముఖ్యంగా పేద కుటుంబాల మహిళలకు సొంతింటిపై హక్కు కల్పించడం ద్వారా వారి ఆర్థిక, సామాజిక భద్రతను మరింత బలోపేతం చేయనున్నట్టు మంత్రి తెలిపారు. సొంత ఇల్లు మహిళ సాధికారతకు, కుటుంబ స్థిరత్వానికి, భవిష్యత్ తరాల అభివృద్ధికి బలమైన పునాది అవుతుందన్నారు. పేదల అవసరాలను దృష్టిలో పెట్టుకొని వారికి సౌకర్యవంతంగా ఉండేలా ఇండ్ల డిజైన్ లను రూపొందించాలనీ, ఇంటి నిర్మాణం కనీసం 400 చదరపు అడుగుల విస్తీర్ణం ఉండేలా ప్లాన్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో హౌసింగ్ సెక్రెటరీ వి.పి. గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కోహెడ్ పండ్ల మార్కెట్ నిర్మాణ పనులకు సీఎం శంకుస్థాపన



**హైదరాబాద్: వాస్తవ తెలంగాణ** రంగారెడ్డి జిల్లా కోహెడ అంతర్జాతీయ సమీకృత పండ్ల మార్కెట్ నిర్మాణ పనులకు శనివారం సాయంత్రం సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. సీఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు.రాష్ట్రంలో ప్రస్తుతం 206 వ్యవసాయ మార్కెట్ కమిటీలు, 79 ఉప మార్కెట్ యార్డులు పనిచేస్తున్నాయని మంత్రి తుమ్మల తెలిపారు. వీటి ద్వారా ఏటా సుమారు రూ.80 వేల కోట్ల విలువైన వ్యవసాయ వాణిజ్య కార్యకలాపాలు జరుగుతున్నాయని వెల్లడించారు. ఆ తర్వాత జరిగే భారీ బహిరంగ సభకు హైదరాబాద్, మేడ్చల్, వికారాబాద్, రంగారెడ్డి సహా నల్లగొండ, మహబూబ్‌నగర్ వంటి సరిహద్దు జిల్లాల నుంచి 50 వేల మందిని తరలించనున్నారు.

## హైదరాబాద్‌లో భారీ వర్షం




**హైదరాబాద్: వాస్తవ తెలంగాణ** రాష్ట్రంలోని పలుచోట్ల వర్షం మొదలైంది. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్‌నగర్ ప్రాంతాలలో భారీ వర్షం కురుస్తోంది. ఈ అకాల వర్షం కారణంగా వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, పలుచోట్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. అయితే, ఎండ వేడిమితో అల్లాడిపోయిన నగరవాసులకు ఈ వర్షం కొంత ఉపశమనం కలిగించింది. అటు వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది.

## కోటి చెరువు శిఖం భూమిని పవన్ కబ్జా చేశారు: కవిత



**హైదరాబాద్: వాస్తవ తెలంగాణ** తెలంగాణ రాజకీయాల్లో భూకబ్జాల వ్యవహారం ఇప్పుడు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వర్సెస్ కవితగా మారి సరికొత్త వివాదానికి తెరలేపింది. హైదరాబాద్‌లోని 'కోటిచెరువు' శిఖం భూమిని పవన్ కల్యాణ్ కబ్జా చేశారంటూ టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు చేశారు. జూబ్లీహిల్స్‌లోని పార్టీ ఆఫీస్‌లో జరిగిన ప్రెస్ మీట్‌లో ఆమె మాట్లాడుతూ.. పవన్ గనుక ఆ భూమిని ఆక్రమించలేదని చెబితే, వెంటనే ఆ స్థలాన్ని తెలంగాణ ప్రభుత్వానికి అప్పగించి, అక్కడి నిర్మాణాలను, మట్టిని తొలగించాలని డిమాండ్ చేశారు. నీటిపారుదల శాఖ రికార్డుల ప్రకారం ఆ 10 ఎకరాల భూమి పూర్తిగా 'శిఖం' (ప్రభుత్వ) భూమి అని కవిత స్పష్టం చేశారు. కానీ రిజిస్ట్రేషన్ సమయంలో కేవలం 3 ఎకరాలను మాత్రమే శిఖం భూమిగా చూపి, మిగిలిన 7 ఎకరాలను 'మాగాణి' (ప్రైవేట్) భూమిగా మార్చేశారని.. ఇది స్పష్టమైన నిబంధనల ఉల్లంఘనే అని ఆమె ఎండగట్టారు.




వాస్తవ తెలంగాణ

# కాక్రోచ్‌ల.. విశ్వరూపం!

## ఢిల్లీలో జెన్ జెడ్ నిరసన

నీట్ పేపర్ లీకేజీ వ్యవహారం, దేశ విద్యావ్యవస్థలో జరుగుతున్న లోపాలపై కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఢిల్లీ వేదికగా భారీ ఉద్యమం మొదలైంది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలనే డిమాండ్‌తో 'కాక్రోచ్ జనతా పార్టీ' వ్యవస్థాపకుడు అభిజీత్ దిప్కే పిలుపునిచ్చిన జంతర్ మంతర్ శాంతియుత నిరసన ప్రదర్శనకు ఢిల్లీ పోలీసులు అధికారికంగా అనుమతి ఇచ్చారు. దీంతో శనివారం ఉదయం నుంచే జంతర్ మంతర్ వద్దకు యువత భారీగా తరలివచ్చారు.. అక్కడ శాంతియుతంగా నిరసన ప్రదర్శన కొనసాగింది. ఈ నిరసన సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగనుంది. నిరసనలో కాక్రోచ్ మాస్కులతో యూత్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



- కాక్రోచ్ తొలి కార్యక్రమం సక్సెస్
- విద్యా వ్యవస్థ వైఫల్యాలపై ఆందోళనకు పిలుపు
- కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా డిమాండ్‌తో ధర్నా
- ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద శాంతియుత ఆందోళన
- సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ సహా భారీగా యువత హాజరు
- కాక్రోచ్ మాస్క్ ధరించి నిరసనలో పాల్గొన్న జెన్ జెడ్ తరం

### నిరసనలో పాల్గొన్న అభిజీత్..

కాగా, నిరసనకు వచ్చే వారు ఒక పుస్తకం, జాతీయ జెండా తీసుకురావాలని సీజేపీ నేత అభిజీత్ సూచించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. జంతర్ మంతర్ వద్ద అందరినీ కలుసుకోవాలని ఎదురుచూస్తున్నానని పేర్కొన్నారు. ఈ ఉద్యమం ప్రేమ, శాంతి, రాజ్యాంగబద్ధ విలువల ఆధారంగా కొనసాగాలని తెలిపారు. నిరసనలో పాల్గొనే వారు పోలీసు సిబ్బందికి పూలు అందించి కృతజ్ఞతలు తెలియజేయాలన్నారు. ఉద్యమం హింసాత్మకంగా కాకుండా ప్రజాస్వామ్య పద్ధతుల్లో కొనసాగాలని, ప్రతి ఒక్కరూ సంయమనంతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు. అందుకు అనుగుణంగా ప్రస్తుతం ఈ నిరసన కార్యక్రమం కొనసాగడం విశేషం.




### అరెస్టు చేస్తే దీక్ష చేస్తాం : సోనమ్ వాంగ్‌చుక్

ప్రముఖ సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ ఈ ఉద్యమానికి మద్దతు ప్రకటించారు. దిప్కేను అరెస్టు చేస్తే తాను ఆరు వారాలపాటు నిరాహార దీక్ష చేపడతానని తెలిపారు. నిరసనలో పాల్గొనే యువత శాంతియుతంగా వ్యవహరించాలని, అధికారులతో సహకరించాలని సూచించారు. నీటి సీసాలు, మొబైల్ ఫోన్లు వంటి అవసరమైన వస్తువులనే వెంట తీసుకురావాలని చెప్పారు. పూలు తీసుకురావాలని కూడా ప్రోత్సహించారు. అలాగే ఎవరైనా ఆయుధాలు లేదా అనుమానాస్పద వస్తువులు తీసుకువస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

### భారీగా పోలీసుల మోహరింపు

నిరసన నేపథ్యంలో జాతీయ రాజధాని ఢిల్లీలో భద్రతను కట్టుదిట్టం చేశారు. జంతర్‌మంతర్ పరిసరాలతో పాటు ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం సహా సరిహద్దు ప్రవేశ మార్గాలు, కీలక ప్రాంతాల్లో అదనపు భద్రతా సిబ్బందిని మోహరించారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా వెయ్యి మందికి పైగా పోలీసులను రంగంలోకి దించారు. అయితే పోలీసులకు నిరసన నిర్వహణకు సంబంధించి అధికారిక అనుమతి అభ్యర్థన అందలేదని అధికారులు తెలిపారు. అయినప్పటికీ సామాజిక మాధ్యమాల పర్యవేక్షణతో పాటు ఇతర సమాచార ఆధారాలపై ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.

# యువత క్రీడాల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలి -

సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి





**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం తెల్లాపూర్ గ్రామంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన తెల్లపూర్ మున్సిపాలిటీ వాలీ బాల్ టోర్నమెంట్ నుటాస్ వేసి ప్రారంభించిన బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడలలో కూడా ఆసక్తి కలిగి ఉండాలని క్రీడాలు మానసికంగా శారీరకంగా ఉల్లాసంగా ఉండేందుకు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇస్నాపూర్ మున్సిపాలిటీలోని చిట్కుల్ గ్రామంలో చైర్మన్ మోట సుమలత ఆధ్వర్యంలో వార్డు సభా కార్యక్రమం






**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఇస్నాపూర్ మున్సిపాలిటీలోని చిట్కుల్ గ్రామంలో చైర్మన్ మోట సుమలత ఆధ్వర్యంలో వార్డు సభా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మోటే సుమలత మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఈరోజు చిట్కుల్ గ్రామంలోని 6వార్డులను కలుపుకొని చిట్కుల్ వార్డు కార్యాలయంలో వార్డు సభ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ సభలో ప్రధానంగా సమస్యల ప్రభుత్వ ఇళ్ల స్థలాల పట్టలు రెగ్యురేషన్ చేయడం మరియు అర్హులకు ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడం పైన చర్చించడం జరిగిందని, మొదటిది సానిటేషన్ గ్రామంలో నెలకొన్న మురుగునీరు వీధి దీపాల సమస్య, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, తడిచిత్త పొడి చెత్త, వేరు చేసే, విధానంలో గ్రామస్తులకు అవగాహన కల్పించామణి, వచ్చే వర్షాకాలంలో పల్లపు ప్రాంతలలో, ఇండ్ల మధ్య నీరు నిలవకుండ చూసుకునేలా, మరియు ఓటరు జాబితా మ్యాపింగ్, సవరణ, సెన్సెస్ పై గ్రామ ప్రజలకు సంబంధిత శాఖ అధికారులతో పూర్తి అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట కిషన్, రెవెన్యూ అధికారులు వివిధ శాఖల అధికారులు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, గ్రామ ప్రజలు యువకులు, మహిళలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూమి లో ” ఆకృతి “ఆక్రమణ!

## .చెరువు బఫర్ జోన్‌లో అపార్ట్‌మెంట్ అప్రోచ్ రోడ్డు నిర్మాణం
## .నిబంధనలు తుంగలో తొక్కిన ప్రైవేట్ బిల్డర్
## .ఇరిగేషన్ అధికారుల క్షేత్రస్థాయి పరిశీలనలో నిజాలు బట్టబయలు
## .ఆక్రమణ పై పోరాడుతున్న స్థానిక మహిళా నాయకురాలు రమణి మాల్యాల




To
MRO Mandal Revenue Officer
Bachepally
Telangana


Sub: Bachupally Village – Illegal encroachment of Government land in Sy. [illegible] ... at a very low price – Request to stop the [illegible] ... encroachment – Reg.

[illegible] ... Welfare Worker R/o [illegible] ... &Mandal, Medchal–Malkajgiri District, Telangana – 500090, most respectfully submit that Government land situated in Sy.No.454 of Bachupally [illegible] ...giri District is presently under illegal occupation and encroachment by M/s Akruthi Constructions and Developers Pvt. Ltd., which is undertaking construction of a residential apartment project inSy.Nos.453/1 and 453/2 of the said village. The said developer has unlawfully occupied a portion of the adjoining Government land and has also laid an access road through the said Government land solely to facilitate its private commercial project.

I respectfully submit that the said developer does not have any lawful and independent approach road to the land in Sy.Nos.453/1 and 453/2 and therefore has illegally occupied Government land in Sy.No.454 and is using the same as an access road to its project. It is submitted that by showing the said Government land as an approach road and by suppressing the true facts, the developer has obtained building permission from the concerned municipal authorities. The grant of such permission without verifying the availability of a lawful access road and without protecting Government land is wholly arbitrary, illegal and contrary to the provisions governing building permissions and protection of Government property.

It is further submitted that the encroachment made by the said developer on Government land is a deliberate act committed for commercial gain. The developer has not only laid an unauthorized road through Government land but has also occupied a substantial extent of Government land adjoining the project site and is utilizing the same for the benefit of its private construction

Office of the Tahsildar
12 MAR 2026
Bachupally Mandal, Medchal Dist.



Such acts clearly amount to unlawful occupation and misuse of Government property.

4. It is reliably learnt that instead of initiating action for removal of the illegal encroachment and restoration of Government land, the authorities are now considering or processing a proposal to alienate or sell the said Government land in favour of the said developer at a very low and arbitrary price. Such action, if permitted, would amount to regularizing an illegal encroachment committed by a private developer and would cause serious loss to the public exchequer. Government land cannot be disposed of or transferred in favour of a private developer merely because the developer has illegally occupied the same for its commercial benefit.

5. It is respectfully submitted that the authorities are trustees of public property and are under a statutory and constitutional obligation to safeguard Government lands from encroachment and misuse. Any attempt to transfer or alienate the said land in favour of the encroacher would be wholly illegal, arbitrary and against public interest and would encourage similar unlawful encroachments upon Government lands by private developers.

6. I therefore request that the authorities may immediately conduct a detailed field inspection and survey in respect of Government land in Sy.No.454 of Bachupally Village and take necessary steps for removal of the illegal encroachment made by M/s Akruthi Constructions and Developers Pvt. Ltd. I further request that any proposal or process for sale, allotment or alienation of the said Government land in favour of the said developer may kindly be immediately stopped and the land may be restored to Government possession.

7. I further request that appropriate action may also be initiated against the persons responsible for permitting construction activity by showing Government land as an approach road and for failing to take action against the illegal encroachment despite the same being apparent on record. In the event no action is taken to protect the said Government land and prevent its illegal transfer to the encroacher, I shall be constrained to seek appropriate remedies before the competent court of law. Therefore, immediate action may kindly be taken in the interest of justice and protection of Government property.

Yours Truthfully.
M Ramani
(Malyala Ramani)
Kousalya colony
Bachepally
Ph: 7702400939




**బాచుపల్లి, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...**

మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా బాచుపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైంది. నిబంధనలకు విరుద్ధంగా చెరువు బఫర్ జోన్‌ను ధ్వంసం చేస్తూ ఓ ప్రైవేట్ బిల్డర్ అక్రమ రహదారిని నిర్మించిన ఉదంతం నీటిపారుదల శాఖ అధికారుల తనిఖీల్లో వెలుగుచూసింది. ఈ మేరకు నీటిపారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జయపాల్ కుమార్ సమగ్ర నివేదికను సిద్ధం చేసి ఈ అక్రమ రహదారి నిర్మాణం, బాలెన్స్ పనులపై తదుపరి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ హైదరాబాద్ ఇరిగేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు అధికారిక లేఖ ద్వారా నివేదికను సమర్పించారు.

**నిజాలు దాచి అనుమతులు!**

బాచుపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 453/1, 453/2 లలో 'మీ/o అకృతి కన్స్ట్రక్షన్స్ అండ్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్' సంస్థ భారీ అపార్ట్‌మెంట్ ప్రాజెక్ట్‌ను చేపట్టింది. అయితే, ఈ నిర్మాణ స్థలానికి వెళ్లడానికి బిల్డర్‌కు ఎలాంటి చట్టబద్ధమైన రహదారి లేదు. దీంతో పక్కనే ఉన్న సర్వే నంబర్ 454 లోని ప్రభుత్వ భూమిపై బిల్డర్ కన్ను పడింది. మునిసిపల్ అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి, ఈ ప్రభుత్వ భూమినే తమ అప్రోచ్ రోడ్డుగా చూపిస్తూ అపార్ట్‌మెంట్ నిర్మాణ అనుమతులు పొందినట్లు స్థానిక మహిళ నాయకురాలు ఎం రమణి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. అంతటితో ఆగకుండా, ఈ విలువైన ప్రభుత్వ భూమిని తక్కువ ధరకు కేటాయించుకునేందుకు (అలియనేషన్) తెరవెనుక ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

**బఫర్ జోన్ మాయం.. కట్టపైనే సీసీ రోడ్డు!**

ఈ ఫిర్యాదుపై నీటిపారుదల శాఖ సబ్–డివిజన్ అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపారు. ఈ తనిఖీల్లో దిగ్భ్రాంతికరమైన విషయాలు వెల్లడయ్యాయి. స్థానికంగా ఉన్న బైరోని చెరువు (ఘుఎవ ×ఙ: 2821) దాదాపు 44 ఎకరాల విస్తీర్ణం కలిగి ఉంది అని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం చెరువు సరిహద్దు నుండి 30 మీటర్ల బఫర్ జోన్, అలాగే కట్ట కింద భాగం నుండి 10 మీటర్ల బఫర్ జోన్ వదిలి పెట్టాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కానీ, సదరు బిల్డర్ ఈ నిబంధనలన్నింటినీ గాలికి వదిలేశారు. చెరువు బఫర్ జోన్‌లో భారీగా మట్టిని నింపి, చెరువు కట్టను ఏకంగా 20 మీటర్ల మేర వెడల్పు చేసి దానిపై సీసీ రోడ్డు నిర్మించేశారు. గూగుల్ టైమ్‌లైన్ మరియు శాటిలైట్ చిత్రాలను పరిశీలించగా, ఈ అక్రమ నిర్మాణాలన్నీ 2023 సంవత్సరంలోనే జరిగినట్లు అధికారులు గుర్తించారు. చెరువు కట్టకు ఆనుకుని ఒక దేవాలయాన్ని కూడా నిర్మించినట్లు తనిఖీల్లో తేలింది అని స్పష్టం చేశారు.

**ఉన్నతాధికారులకు నివేదిక**

ప్రభుత్వ భూమి ఆక్రమణ, చెరువు పరిరక్షణ నిబంధనల ఉల్లంఘనలపై నీటిపారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ. జయపాల్ కుమార్ సమగ్ర నివేదికను సిద్ధం చేశారు. ఈ అక్రమ రహదారి నిర్మాణం, బాలెన్స్ పనులపై తదుపరి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ హైదరాబాద్ ఇరిగేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు అధికారిక లేఖ (రాతీ.చీశీ.ఐజుజు/×ాఐచీూ.3/వీజుఐజనూూ//2026/95) ద్వారా నివేదికను సమర్పించారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడటానికి, ఆక్రమణలను తక్షణమే తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

**ఆక్రమణ తొలగించే వరకు పోరాటం: రమణి మాల్యాల, మహిళ నాయకురాలు**

తప్పుడు పత్రాలతో అధికారులను తప్పుదోవ పట్టించి అనుమతులు తెచ్చుకోవడం కాకుండా విలువైన ప్రభుత్వ భూమిని కబ్జా చేశారూ. ఇప్పటికే అనేకమార్లు ఈ అంశంపై ఫిర్యాదు చేసాము. ఇరిగేషన్ అధికారులు స్పందించి చర్యల కోసం సిఫార్సు చేశారు. స్థానిక రెవెన్యూ అధికారులు కూడా ఈ విషయంపై స్పందించాలి. అధికారులు స్పందించనీ పక్షంలో న్యాయస్థానాన్ని ఆశ్రయించిన ప్రభుత్వంలో ఆక్రమణ తొలగేవరకు పోరాడుతాం.

# ప్రకృతి మన జీవితంలో భాగం - దానిని కాపాడుకుందాం

## అరబిందో, అపిటోరియా ఫార్మా అసోసియేట్ వైస్ ప్రసిడెంట్ శ్రీధర్ సూరత్







**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** పర్యావరణాన్ని కాపాడుకుంటేనే మన భవిష్యత్తు భద్రంగా ఉ ంటుందని, అకాల వర్షాలు, తీవ్రమైన వేడిగాలులు ప్రకృతి విధ్వంసానికి సంకేతాలని అరబిందో, అపిటోరియా ఫార్మా అరబిందో, అపిటోరియా ఫార్మా అసోసియేట్ వైస్ ప్రసిడెంట్ శ్రీధర్ సూరత్ అన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలోని గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని అపిటోరియా ఫార్మా వ యూనిట్ 2 లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని ఆయన మొక్కలు నాటి నీరు పోశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగానే కాకుండా సమయం కుదిరినప్పుడల్లా ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. మానవ మనుగడకు మొక్కలు ఎంతో అవసరమన్నారు. మొక్కలు మనకు ఆహారం, గాలి, నీరు మంచి వాతావరణాన్ని అందిస్తాయన్నారు. మొక్కలు మనకెంతో మేలు చేస్తాయన్నారు. మనం తినే ఆహారం, పీల్చే గాలి, మన ఆరోగ్యం, ఆనందం ,శ్రేయస్సు కోసం ప్రకృతిపై ఆధారపడి ఉంటామన్నారు. ప్రకృతి మన జీవనానికి ఎంతో అవసరం. మొక్కలు జంతువులు , ఇతర జీవులు పర్యావరణ వ్యవస్థలో ముఖ్యమైన భాగాలు. వాటిని రక్షించడం ద్వారా మనం పర్యావరణ వ్యవస్థ సమతుల్యతను కాపాడుకోవచ్చు అన్నారు. పర్యావరణం మనిషి మనుగడకు ఎంతో అవసరం. మనం ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలంటే పర్యావరణాన్ని కాపాడుకోవాలన్నారు. కానీ మనం చేతులారా వాతావరణాన్ని కాలుష్యం చేస్తున్నామని నీరు, భూమి, గాలి అన్నీ కాలుష్యంగా మారి అనేక రోగాల బారిన పడుతున్నామన్నారు. ఈ కాలుష్య సమస్యల నుండి వాతావరణాన్ని కాపాడడం తన బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం అలవాటు చేసుకోవాలి. ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని తగ్గించుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ హెచ్ ఎస్ సీనియర్ వైస్ ప్రసిడెంట్ తపస్ సహా,ఈ హెచ్ ఎస్జనరల్ మేనేజర్ అమర్ కూడాలే, అపిటోరియా ఫార్మా యూనిట్ 2 జనరల్ మేనేజర్ వేల్పుల విజయ్ కుమార్,డిప్యూటీ జనరల్ మేనేజర్ అన్ను లక్ష్మీనారాయణ, మైంటెనెన్స్ డి జి ఎమ్ ఆకెళ్ళ రవికుమార్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ మాడాలి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భీమేశ్వర స్వామి దేవాలయ ప్రథమ వార్షికోత్సవంలో పాల్గొన్న మేడ్చల్ మల్కాజ్గిరి డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్....



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం బాలాజీ లేఅవుట్ నందు శ్రీ భీమేశ్వర దేవాలయం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ హాజరై స్వామివారికి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భీమేశ్వర స్వామి ఆశీస్సులు కృపా కటాక్షాలు చల్లని దీవెనలు ఆయురారోగ్యాలతో కూడిన జీవితాన్ని ప్రజలందరికీ ప్రసాదించాలని ఆకాంక్షించాలి, అదేవిధంగా భీమేశ్వర స్వామి వార్షికోత్సవాలు ఇంత ఘనంగా నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు...అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి ఆ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు... ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు అంజన్న, శ్రీనివాస్, వెంకట్ కుమార్, వేణు, బాలాజీ, రామక్రిష్ణ, చైతన్య మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు..



# డంపింగ్ యార్డ్ సమస్య ను పరిష్కరించండి ఆకుల సతీష్

## నిజాంపేట్ డంపింగ్ యార్డ్ సమస్యను మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు ఆకుల సతీష్ ......






**నిజాంపేట్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** జవహర్‌నగర్‌కు చెత్త తరలింపునకు ఏటా రూ.5 కోట్లు ఖర్చు చేస్తున్నప్పటికీ, రోజువారీ చెత్తను సకాలంలో తరలించకపోవడంతో చెత్త రోడ్లపైకి చేరి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందన్నారు. డంపింగ్ యార్డ్ సమీపంలోని డబుల్ బెడ్‌రూమ్ కాలనీవాసులు దుర్వాసన, కాలుష్యంతో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. గత ఐదేళ్లుగా ప్రజలతో కలిసి అనేకసార్లు ఆందోళనలు చేసినప్పటికీ సమస్యకు పరిష్కారం లభించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్‌ను వెంటనే తరలించాలనీ, లేకపోతే శాస్త్రీయ విధానంలో చెత్త ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేసి ప్రతిరోజు ఉత్పత్తి అయ్యే 180 టన్నుల చెత్తను అదే రోజు తరలించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీఎంసీ కమిషనర్, జోనల్ కమిషనర్ తక్షణమే జోక్యం చేసుకుని శాశ్వత పరిష్కారం చూపాలని ఆకుల సతీష్ కోరారు.

# అత్యంత భక్తిశ్రద్ధలతో పవిత్ర గో సేవా యజ్ఞం


- దేశీయ గోమాతల సంరక్షణకు రాంపల్లిలో మహా సంకల్పం
- అఖిల భారతీయ గోసంరక్షణ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పవిత్ర గోసేవ యజ్ఞం
- గోమాతల సంరక్షణకు ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులు కావాలి
- అఖిల భారతీయ గో సంరక్షణ ఫౌండేషన్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు గాడేపల్లి భరద్వాజ్
- గోమాత రక్షణే ధర్మ రక్షణ











**రాంపల్లి,మేడ్చల్,వాస్తవ తెలంగాణ న్యూస్** మేడ్చల్ జిల్లా రాంపల్లి ప్రాంతంలో దేశీయ గోమాతల రక్షణ, మేత, ఆశ్రయం, వైద్య సంరక్షణ మరియు గోశాల అభివృద్ధి కోసం అఖిల భారతీయ గోసంరక్షణ ఫౌండేషన్ ట్రస్ట్ భక్తి, బాధ్యత మరియు ధర్మబద్ధమైన సంకల్పంతో నిరంతరం గోసేవ కార్యక్రమాలు నిర్వహిస్తోంది.వృత్తిరీత్యా ఇండియన్ రైల్వేస్‌లో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న శ్రీ గాడేపల్లి భరద్వాజ్ గారు, తన వ్యక్తిగత సమయం, శ్రమ మరియు ఆదాయాన్ని గోమాతల సేవ కోసం వినియోగిస్తూ, దేశీయ గోమాతల సంరక్షణకు నిస్వార్థంగా కృషి చేస్తున్నారు.ట్రస్ట్ వ్యవస్థాపకులు మరియు అధ్యక్షులు గాడేపల్లి భరద్వాజ్,గోమాత సేవను కేవలం సేవగా కాకుండా సనాతన ధర్మ పరిరక్షణగా, సమాజానికి పవిత్ర బాధ్యతగా భావించి ఈ గోసేవ మహా యజ్ఞాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు.మేత లేక, సంరక్షణ లేక ఇబ్బంది పడుతున్న దేశీయ గోమాతలు మరియు దూడలకు ఆశ్రయం కల్పించి, వాటికి ఆహారం, స్వచ్ఛమైన నీరు, వైద్య సహాయం మరియు ప్రేమతో కూడిన రక్షణ అందించడం తమ ట్రస్ట్ ప్రధాన ధ్యేయం.ప్రతి రోజు గోమాతల మేత, నీరు, ఆరోగ్య సంరక్షణ మరియు గోశాల అభివృద్ధి కోసం ట్రస్ట్ నిరంతరం కృషి చేస్తోంది. దేశీయ ఆవుల పరిరక్షణ మన సంస్కృతి, మన సంప్రదాయం, మన ధర్మానికి ప్రతీక అనే భావంతో ఈ సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమానికి సమాజంలో గౌరవనీయ స్థానం కలిగిన పలువురు ప్రముఖులు, వివిధ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, గోభక్తులు మరియు ధర్మప్రేమికులు హాజరై, అఖిల భారతీయ గోసంరక్షణ ఫౌండేషన్ ట్రస్ట్ చేపడుతున్న దేశీయ గోమాతల సంరక్షణ సేవలను అభినందించి తమ మద్దతు మరియు ఆశీస్సులు అందించారు.గోమాత రక్షణ, సేవ, పూజ అత్యంత పుణ్యప్రదమని' భారతీయ పురాణేతిహాసాలు ఘోషిస్తున్నాయి. ఆవులో సకల దేవతలూ కొలువై ఉంటారు. గోమాత మహిమ ఇంతా అంతా కాదు. 'రామాయణం'లో కామధేనువును విశ్వామిత్రుడు బలవంతంగా వశిష్ట మహర్షినుండి తీసుకుపోవటం, తత్పర్యవసానాలు, 'భాగవతం'లో శ్రీకృష్ణుడు గోవులపట్ల ప్రకటించిన అవ్యాజమైన ప్రేమ.. వంటివెన్నో ఇందుకు తార్కాణాలు. నేటికీ వివాహ తంతులో భాగంగా కన్యాదానంతోపాటు గోదానమూ ప్రశస్తమని పురాణాలు పలుకుతున్నాయి. రాంపల్లి ప్రాంతంలో దేశీయ గోమాతల రక్షణ మేత ఆశ్రయం వైద్య సంరక్షణ, గోశాల అభివృద్ధి కోసం అఖిల భారతీయ గో సంరక్షణ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పవిత్ర గో సేవా యజ్ఞాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గోమాతలో ముక్కోటి దేవతలు కొలువై ఉంటారని విశ్వాసంతోనే హిందూ ధర్మంలో ఏ శుభకార్యమైనా గోపూజతోనే మొదలవుతుందని ఆచార సాంప్రదాయాలకు పెద్దపీటవేస్తూ పెద్ద ఎత్తున పవిత్ర గో సేవ యజ్ఞాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు గాడి పల్లి భరద్వాజ్ గోమాత సేవను కేవలం సేవగా కాకుండా సనాతన ధర్మ పరిరక్షణగా సమాజానికి పవిత్ర బాధ్యతగా భావించి ఈ గో సేవా మహా యజ్ఞాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతిరోజు గోమాతలకు మేత నీరు ఆరోగ్య సంరక్షణ, తో పాటు గోశాల అభివృద్ధి కోసం ట్రస్ట్ నిరంతరం పనిచేస్తుందన్నారు. గాడేపల్లి భరద్వాజ్ వృత్తిరీత్యా ఇండియన్ రైల్వేలో ఉద్యోగ బాధ్యతలు కొనసాగిస్తూ గో సేవ సంరక్షణకు పూనుకున్నారు. ముఖ్యంగా సమయం శ్రమ సేవా తత్వాన్ని చాటుతూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. గో సేవలో తరిస్తూ వాటికి ఆహారం స్వచ్ఛమైన నీరు వైద్య సేవలను అందిస్తూ ట్రస్ట్ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. హిందూ సాంప్రదాయ పద్ధతులను తూచా తప్పకుండా పాటించేలా అందరికీ ఆదర్శంగా ముందుకు వెళుతున్నారు. పవిత్ర గో సేవ మహా యజ్ఞంలో వివిధ వర్గాలకు సంబంధించిన ప్రముఖులు సంక్షేమ సంఘాల ప్రతినిధులు గో సంరక్షకులు, ధర్మ ప్రేమికులు భారతీయ గో సంరక్షణ ఫౌండేషన్ ట్రస్ట్ బృందం సభ్యులు పాల్గొన్నారు.

Trust Registration No.: 20 / IV / 2025
80+ Approval No.: AAMTA3045KF20261
Founder & President: శ్రీ గాడేపల్లి భరద్వాజ్ గారు
Contact: 7799341219 / 9390891219
Location: Rampally, Hyderabad
గోమాతను రక్షిస్తే ధర్మం మనలను రక్షిస్తుంది
గోసేవే ధర్మసేవ --- జై గోమాత

# బీరంగూడ డివిజన్ లో పర్యటించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్





**అమీన్ పూర్ వాస్తవ తెలంగాణ న్యూస్** బీరంగూడ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ.. నేరుగా ప్రజల సమస్యలను తెలుసు కుంటూ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుం టున్నామని పేర్కొన్నారు. శనివారం ఉదయం బీరంగూడ డివిజన్ పరిధిలోని గ్రీన్ మెడోస్ కాలనీ, వందనపురి కాలనీ, జయలక్ష్మి నగర్, రాఘవేంద్ర కాలనీ, మారుతీ నగర్ కాలనీ, సృజన లక్ష్మీ నగర్ కాలనీలలో బల్దియా అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ప్రతి కాలనీలో ప్రధానంగా మౌలిక వసతులపై ఫిర్యాదులు అం దుతున్నాయని తెలిపారు. ఇటీవల అమీన్పూర్ మున్సిపాలిటీ.. సైబరాబాద్ కార్పొరేషన్ లో వెల్లినం కావడం మూలంగా నిధుల సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. ఇదే అంశంపై సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన ను కలిసి మున్సిపాలిటీకి చెందిన మిగులు నిధులను వెంటనే మంజూరు చేయాలని సైతం విన్నవించడం జరిగిందని తెలిపారు. నూతన అభివృద్ధి పనుల కోసం వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. గ్రీన్ మెడోస్ కాలనీలో ఓపెన్ జిమ్, నూతన డివైడర్, సెంట్రల్ లైటింగ్, సీసీ రోడ్డు పునరుద్ధరణ పనులకు అధికారులు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. రాఘవేంద్ర కాలనీలో గల పోచమ్మ కుంట అభివృద్ధి కోసం అతి త్వరలో నీటిపారుదల, రెవెన్యూ శాఖల అధికా రులతో సంయుక్త సమావేశం ఏర్పాటు చేసి చెరువు హద్దు బందులు నిర్ణయించడం తోపాటు.. అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని తెలిపారు. జయలక్ష్మి నగర్ కాలనీ ఫేజ్ కాలనీలో సొసైటీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. అయ్యప్ప దేవాలయం అభివృద్ధికి సొంత నిధులు. బీరంగూడ గుట్ట పైన నూతనంగా నిర్మిస్తున్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణానికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. శనివారం ఉదయంఅ ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి దేవాలయ నిర్మాణ పనులను స్వయంగా పరిశీలి ంచారు. దేవాలయ నిర్మాణం పూర్తి చేసేందుకు అతి త్వరలో సొంత నిధులు అందించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులకు తెలిపారు. ప్రతి ఒక్కరిలో భక్తి భావం పెంపొంది ంచడంలో భాగంగా నియోజకవర్గం వ్యాప్తంగా సొంత నిధులతో 200 లకు పైగా దేవాలయాలు నిర్మించడం జరిగిందని గుర్తు చేశారు. ఇసుక బావి సిసి రోడ్డు పనుల పరిశీలన..బీరంగూడ డివిజన్ పరిధిలోని ఇసుక బావి బ్రిడ్జి నుండి బిహెచ్ఎల్ బస్ డిపో వరకు నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ అంశంలో ఎలాంటి అవంతరాలు ఎదురైన పూర్తి చేస్తామని ఎమ్మెల్యే జిఎంఆర్ కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. సీసీ రోడ్డు నిర్మాణ అంశంలో బిహెచ్ఇఎల్ అధికారులు అభ్యంతరం చెప్పడంతో పనులు నిలిచిపోయాయని ఆయా కాలనీల వాసులు ఇటీవల ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం రోడ్డు పనులను ఆయన స్వయంగా పరిశీలించారు. వందలాది కాలనీల ప్రజల సౌకర్యార్థం నిర్మిస్తున్న సిసి రోడ్డు అంశంలో బిహెచ్ఇఎల్ అధికారులు అభ్యంతరం తెలపడం శోచనీయమని అన్నారు. సీసీ రోడ్డు నిర్మాణ పనులను వారం రోజుల్లో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఎమ్మెల్యే జిఎంఆర్ ఆదేశించారు. ప్రజల కోసం ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో అమీన్ పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, డిఈ వెంకటరమణ, విద్యుత్ శాఖ ఏడి సంజయ్, జలమండలి డిజిఎం శివ, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహా గౌడ్, మాజీ ప్రజా ప్రతినిధులు, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆయా కాలనీల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి పర్యటించిన మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్




**అమీన్ పూర్ వాస్తవ తెలంగాణ న్యూస్** పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహాయ సహకారాలతో బీరంగూడ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నామని అమీన్ పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ అన్నారు. ఆదివారం ఉదయం డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో ఎమ్మెల్యే జిఎంఆర్ తో కలిసి పర్యటించారు. ప్రజలు సమస్యలను తెలుసుకుని..వాటి పరిష్కారానికి నిధులు మంజూరు చేయాలని అధికారులకు ఎమ్మెల్యే జిఎంఆర్ ఆదేశాలు జారీ చేశారు. సమగ్ర అభివృద్ధి తమ లక్ష్యమని వారు తెలిపారు. హాజరైన డిప్యూటీ కమిషనర్ ప్రదీప్, వివిధ శాఖల అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ ప్రొటెం చైర్మన్ వెన్నవరం భూపాల్ రెడ్డి 60వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా కేసీఆర్ దంపతులను కలిసిన కుటుంబ సభ్యులు



**రామచంద్రపురం వాస్తవ తెలంగాణ న్యూస్** తెలంగాణ రాష్ట్ర మాజీ ప్రొటెం చైర్మన్ వెన్నవరం భూపాల్ రెడ్డి తన సతీమణి గీతా భూపాల్ రెడ్డి తో కలిసి 60వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్), శోభా దంపతులను తన కుటుంబ సభ్యులతో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్ , శోభా కేసీఆర్ భూపాల్ రెడ్డి దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. భూపాల్ రెడ్డి కుటుంబం పార్టీకి అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ, భవిష్యత్‌లో వెన్నవరం కుటుంబానికి సముచితమైన రాజకీయ బాధ్యతలు, ఉన్నత స్థానం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి , పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వి. ఆదర్శ్ రెడ్డి , భారతీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి , భూపాల్ రెడ్డి కుమారుడు చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కార్యాలయంలో సమావేశం



**శేరిలింగంపల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోమవారం రోజున మియాపూర్ లోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి బహిరంగ సభ నిర్వహిస్తున్న సందర్భంగా ఉమ్మడి అల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ వారి కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి సోమవారం రోజున ఆల్విన్ కాలనీ మరియు శంషిగూడ డివిజన్ల పరిధిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులందరం ఒక్కటై భారీ సంఖ్యలో కలిసికట్టుగా వెళ్లి సీఎం రేవంత్ రెడ్డి కు ఘన స్వాగతం పలికి సభను విజయవంతం చేయాలని చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, పట్వారీ శశిధర్, గోపాల్, మారెళ్ళ శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి, బోయ కిషన్, పాండు గౌడ్, జిల్లా గణేష్, కాశీనాథ్ యాదవ్, రాందాస్ గౌడ్, లింగం, సుధాకర్, సత్తయ్య, జగదీష్, వేలు, రామచందర్, యాదగిరి, సంగమేష్, గణేష్, రెహ్మాన్, మహేష్, రవీందర్, నగేష్ గౌడ్, చంద్రశేఖర్ రెడ్డి, జితేందర్ రెడ్డి, నరసింహులు, నాగరాజు, ఖలీమ్, రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు..

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం: బండి రమేష్

**కూకట్ పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** కూకట్ పల్లి నియోజకవర్గంలోని బాలాజీ నగర్ డివిజన్ పరిధిలో కాలనీవాసులు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలపై కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, కమ్మ కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్ విస్తృత పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాజీ నగర్ కాలనీవాసులు బండి రమేష్ కి శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేస్తూ ఘన స్వాగతం పలికారు. పాదయాత్రలో భాగంగా ప్రతి గల్లీ, ప్రతి వీధిని సందర్శించిన బండి రమేష్ కి కాలనీవాసులు, పెద్దలు, అసోసియేషన్ నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున తమ సమస్యలను వివరించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించిన బండి రమేష్ ప్రతి గల్లీలో ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. అనంతరం, ఆయన మాట్లాడుతూ, గత పదేళ్లుగా గత ప్రభుత్వం అభివృద్ధి పేరుతో భారీగా ఖర్చు చేశామని చెప్పుకుంటోందని, అయితే ఇంకా కాలనీల్లో ఇన్ని సమస్యలు ఉండటానికి కారణమేంటని ప్రశ్నించారు. కాలనీలో నెలకొన్న డ్రైనేజ్ సమస్యలు, రోడ్ల దుస్థితిపై స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తంచేశారు. అదేవిధంగా ప్రస్తుతం అపోలో ఫార్మసీ ఎదురుగా ఉన్న రోడ్డును 60అడుగులకు విస్తరించడం, అలాగే మధ్యలో డివైడర్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనపై కూడా ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశాలపై బండి రమేష్ మాట్లాడుతూ, సమస్యలను సమగ్రంగా పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించి ప్రజలందరికీ అనుకూలంగా ఉండే విధంగా నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే కాలనీలోని డ్రైనేజ్ వ్యవస్థను



పునరుద్ధరించేందుకు చర్యలు చేపడతామని, రోడ్ల అభివృద్ధికి అవసరమైన పనులను త్వరలో ప్రారంభించేలా కృషి చేస్తామని తెలిపారు. అపోలో ఫార్మసీ ఎదురుగా ఉన్న రోడ్డును ప్రభుత్వం ఇప్పటికే 40అడుగుల రహదారిగా మంజూరు చేసిందని, ఇందుకు సుమారు రూ. 1కోటి నిధులను కూడా కేటాయించినట్లు తెలిపారు. ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని సంబంధిత అధికారులతో చర్చించి అందరికీ అనుకూలంగా ఉండే విధంగా నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను త్వరలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని, అవసరమైతే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. చిన్నచిన్న సమస్యలను వెంటనే అధికారులతో మాట్లాడి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. నేను మళ్లీ పాదయాత్రకు వచ్చే సమయానికి బాలాజీ నగర్‌లో ఒక్క సమస్య కూడా మిగలకుండా చూడాలని అధికారులకు, ప్రజలకు సూచించారు. ఈ పాదయాత్రలో కాలనీవాసులు, పెద్దలు, మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాదయాత్ర విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ బండి రమేష్ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## సంగారెడ్డి లో మరో 210 మంది చిన్నారులకు సైకిళ్ళు అందజేసిన జగ్గారెడ్డి





**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్** టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యం లో చిన్నారులకు విడతలవారీగా సైకిళ్ళ పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది. ఇప్పటి వరకు 400 మంది చిన్నారులకు సైకిళ్ళు పంపిణీ చేసిన జగ్గారెడ్డి శనివారం మరో 210 మంది చిన్నారులకు సైకిళ్ళు పంపిణీ చేశారు. చిన్నారుల్లో ఉత్సాహం, ఆరోగ్యం, చదువు పట్ల ఆసక్తి పెంచడమే లక్ష్యంగా జగ్గారెడ్డి ఈ కార్యక్రమం చేపడుతున్నారు. స్థానిక పిఎస్సార్ గార్డెన్ లో ఈ సైకిళ్ళ పంపిణీ కార్యక్రమం జరిగింది. ప్రతీ ఒక్క చిన్నారికి జగ్గారెడ్డి స్వయంగా సైకిల్ అందజేశారు. ఐదు సంవత్సరాలు మొదలుకుని 15 సంవత్సరాల వరకు ఉన్న పిల్లలకు సైకిళ్ళు అందజేశారు. చిన్నారులకు,బాలురకు, బాలికలకు ప్రత్యేకంగా సైకిళ్ళు అందజేశారు.గత వారం టోకెన్ లు ఇచ్చిన వారికి శనివారం సైకిళ్ళు పంపిణీ చేశారు. టోకెన్ లు లేని చిన్నారుల కు మరోసారి సైకిల్ లు పంపిణీ చేసేందుకు వీలుగా అందరి చిన్నారుల ఆధార్ కార్డు, పేరెంట్స్ ఫోన్ నెంబర్స్ తో కూడిన వివరాలు తీసుకోవాలని జగ్గారెడ్డి నిర్వాహకులకు సూచించారు. సైకిళ్ళు రాని చిన్నారులు ఎవరు ఆందోళన పడవద్దని, పేర్లు నమోదు చేసుకున్న వారందరికీ సైకిళ్ళు పంపిణీ చేస్తానని జగ్గారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జార్జ్, టౌన్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్, నాయకులు కూన సంతోష్, మహేష్ , సుదీప్ తదితరులు పాల్గొన్నారు.

## మర్పల్లి ఘటనలో గాయపడిన వారిని పరామర్శించిన శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్** వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలో హోటల్ భవనం పైకప్పు కూలిన ఘటనలో గాయపడి సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శనివారం పరామర్శించారు. ఈ ప్రమాదంలో గాయపడిన నలుగురు బాధితులను చికిత్స నిమిత్తం సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మరియు ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించారు. సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చందన (12), తండ్రి చాంద్రు, రమేష్ (25), తండ్రి నరసింహులు లను స్పీకర్ పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనిల్ కుమార్, డిఎం అండ్ హెచ్ ఓ లలితా దేవి లను స్పీకర్ ఆదేశించారు. అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు కల్పించి, వారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అనంతరం గోకుల్ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న ఎం. డి. నజీర్ (17)



మరియు బాలాజీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎం. శివకుమార్ (25) లను స్పీకర్ పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిపై సంబంధిత వైద్యులను అడిగి తెలుసుకొని, మెరుగైన చికిత్స అందించాలని ఆసుపత్రి యాజమాన్యాలను, డి ఎం అండ్ హెచ్ ఓ ను కోరారు. ఈ సందర్భంగా బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన స్పీకర్, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా నిచ్చారు.

## టీబీ నిర్మూలనకు ఎక్స్‌రే పరీక్షల శిబిరం

### - దోమడుగు వార్డులో 57 మందికి పరీక్షలు
### - ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్

**గుమ్మడిదల వాస్తవ తెలంగాణ న్యూస్** టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని దోమడుగు వార్డులో శనివారం ఎక్స్‌రే పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. మండల వైద్యాధికారి డాక్టర్ మధుకర్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. గ్రామాల్లో టీబీ వ్యాధిని ముందస్తుగా గుర్తించి బాధితులకు సకాలంలో చికిత్స అందించడం ద్వారా వ్యాధి వ్యాప్తిని అరికట్టడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా నిర్వహించిన శిబిరంలో 57 మందికి ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించి ఆరోగ్య పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలు ఆరోగ్య పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని, టీబీ లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య, వార్డు కౌన్సిలర్లు సోనీ, వరలక్ష్మి, రాజశేఖర్, రాజిరెడ్డి, హెచ్‌ఈఓ శ్రీనివాస్, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



